# షహీద్ భగత్‌సింగ్



రచన :

సబ్బని లక్ష్మీనారాయణ

# షహీద్ భగత్‌సింగ్

**“I do not care about dying, I am dying for a purpose”** అని ధైర్యంగా చెప్పగలిగేవారు, పలుకగలిగిన వారు ఎందరుంటారు, ఉద్దాంసింగ్ లాంటి భగత్‌సింగ్ లాంటి వీరులు తప్ప.

**“I am going to sacrifice my life for a cause...... I devoted my life to the cause of independence, because I could not do otherwise”** అని చెప్పగలిగిన త్యాగశీలి భగత్‌సింగ్.

బ్రిటిష్ వలసవాద పాలన నుండి భరతమాత దాస్యశృంఖలాలను త్రుంచడానికి ఉరికంబాన్ని ఇష్టంగా స్వీకరించిన యోధుడు భగత్‌సింగ్. భారతదేశ చరిత్రలో 23 మార్చి, 1931 దుర్దినము. ఆ రోజు దేశమాత దాస్యశృంఖలాలను తొలగించడానికి వీరోచితంగా పోరాడిన ముగ్గురు భరతమాత ముద్దుబిడ్డలు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజగురులను ఉరితీసిన రోజు. ఉరితీసే నాటికి రాజగురు, సుఖ్‌దేవ్‌లు వయసులో కొంత పెద్దవారు, కాని భగత్‌సింగ్ కేవలం 24 సంవత్సరాల నూనుగు మీసాల నూత్నయవ్వనుడు. తనకోసం ఉజ్వల భవిష్యత్ ఉన్నా, దేశప్రజలను జాగృతం చేయడానికి, దేశంలో స్వాతంత్ర్య పిపాస రగుల్చడానికి, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజాన్ని ఒక ఎదురు దెబ్బ తీయడానికి భారతదేశ ప్రజల న్యాయమైన, ధర్మమైన స్వాతంత్ర్యం కోసం ఉరిత్రాడుకు బలి అయిపోయిన అమరవీరుడు భగత్‌సింగ్.

భగత్‌సింగ్ పుట్టింది 28 సెప్టెంబర్, 1907 పంజాబ్ రాష్ట్రం జరాన్‌వాలా తహసీల్ బాంగ్రా గ్రామంలో. త్యాగానికి, శౌర్యానికి ప్రతీకలుగా నిలిచే సిక్కు మతస్తులైన భగత్‌సింగ్ తండ్రి, తండ్రి తరపు బంధువులు కూడా స్వతంత్ర సంగ్రామంలో పాల్గొన్నవారే, వారిలో కొందరు భారత స్వాతంత్ర్య సంగ్రామం కోసం పంజాబ్ విప్లవకారులతో అమెరికాలో, 20వ శతాబ్ధపు ప్రథమ సంవత్సరాల్లో 1913లో పుట్టిన గదర్ పార్టీ సభ్యులు కూడా. భగత్‌సింగ్ పుట్టేనాటికి దేశం స్వాతంత్ర్యం సిద్ధింప చేసుకోవడానికి తీవ్రమైన పోరాటం చేస్తుంది. భగత్‌సింగ్ పుట్టినరోజు నాడే తండ్రి కిషన్‌సింగ్ జైలు నుంచి విడుదలై వచ్చాడు, అంకుల్ స్వరణ్‌సింగ్ కూడా విడుదలై వచ్చాడు. భగత్‌సింగ్ తాతగారు అర్జున్‌సింగ్ దయానంద సరస్వతి స్థాపించిన ఆర్యసమాజ్ అభిమాని. చిన్నారి మనుమడికి భగత్‌సింగ్ అని పేరుపెట్టింది ఈ

తాతగారే. తాతగారి ప్రభావం వలన, దయానంద ఆంగ్లో వేదిక్ స్కూల్లో చదువడం వల్ల చిన్ననాటి నుండి ఆర్యసమాజం యొక్క ప్రభావం భగత్‌సింగ్‌పై పడింది. చిన్నారి భగత్‌సింగ్ బాల్యపు చదువు బాంగ్రాలోని జిల్లా బోర్డ్ ప్రైమరీ స్కూల్‌లో జరిగింది. 1916-1917 మధ్యలో భగత్‌సింగ్ తండ్రిగారు భూకంప బాధితుల సేవా, సహాయార్థం లాహోర్‌కు వెళ్ళవలసి రావడంతో భగత్‌సింగ్ కుటుంబం మొత్తం లాహోర్‌కు మారడం జరిగింది. లాహోర్‌లో డి.ఏ.వి. (దయానంద ఆంగ్లో వేదిక్) స్కూల్‌లో భగత్‌సింగ్ చదువులు కొనసాగించడం జరిగింది. 1923వ సంవత్సరంలో లాహోర్‌లోని నేషనల్ కాలేజీలో కాలేజి చదువుల కోసం జైన్ అవుతాడు భగత్‌సింగ్. భారతీయ భావజాలంతో, విద్యార్థుల్లో స్వేచ్ఛావాయువుల్ని వికసింప చేయడానికి ఉద్దేశింపబడి లాలాలజపతిరాయ్, బాయి ప్రేమ్‌చంద్ లాంటి దేశభక్తులచే స్థాపించబడిన కళాశాల అది. చిన్ననాటి నుండి చదువుల యెడల చాలా చురుకైన విద్యార్థి భగత్‌సింగ్. కళాశాలలో, లోకల్ పాఠశాలల్లో కూడా మంచి పేరున్న విద్యార్థిగా అందరి మన్ననలు పొందుతాడు. విద్యార్థిగా ఉండగానే భగత్‌సింగ్ ఉర్దూ, హిందీ, గుర్ముఖి, ఇంగ్లీష్, సంస్కృతం భాషల్లో మంచి ప్రావీణ్యం సంపాదించాడు. భగత్‌సింగ్ మంచి అధ్యయనశీలి, పుస్తకప్రియుడు కూడా. అప్పటికే భగత్‌సింగ్‌కు దేశ స్వాతంత్ర్య సంగ్రామం యెడల అవగాహన ఏర్పడుతుంది. తను కూడా అందులో పాలు పంచుకోవాలనుకుంటాడు.

1924 సంవత్సరంలో అప్పటికి భగత్‌సింగ్ వయసు 17 సంవత్సరాలు, తండ్రి పెళ్ళి చేసుకొమ్మని ఒత్తిడి చేస్తాడు. తల్లిదండ్రుల ఒత్తిడికి బదులు చెప్పలేక లాహోర్ నుండి కాన్పూరుకు స్వతంత్ర సంగ్రామ పిపాసులైన జై చంద్ర విద్యాలంకార్ పరిచయంతో, గణేశ్ శంకర్ విద్యార్థిని కలుసుకోవడానికి వెళుతాడు. ఇల్లు విడిచి, వెళ్ళేముందు తల్లిదండ్రులకు చీటి రాసి వెళుతాడు "నా జీవితం పవిత్రమైన కార్యదీక్షకై దేశమాత సేవకై, దేశమాత దాస్య శృంఖలాలను త్రెంచడానికే అంకితం. అందుకుగాను నాకు ఈ బాహ్య ప్రపంచ ఆడంబర సుఖాలు అవసరం లేదు. దయతో నన్ను అర్థం చేసుకోండి" అని చెప్పి వెళుతాడు. అది భగత్‌సింగ్ దృఢ నిశ్చయం పదిహేడేళ్ళ వయసు నాటికి.

ఆ తర్వాత 1924 సంవత్సరంలోనే కాన్పూర్‌లో స్వతంత్ర సమరయోధుడు

సచింద్రనాథ్ సన్యాల్‌చే స్థాపించబడిన 'హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్' (**HRA**)లో సభ్యుడు అవుతాడు. 'హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్' ప్రముఖ నిర్వాహకుల్లో ఆజాద్ చంద్రశేఖర్ ఒకరు. అక్కడ భగత్‌సింగ్ ఆజాద్‌కు చాలా దగ్గర అవుతాడు. దేశ స్వాతంత్ర్య సముపార్జనకు సాయుధ పోరాటమే బలమైన పునాది అని నమ్మి, గ్రామాల్లోని ప్రజలను సమాయత్తం చేసి బ్రిటిష్ సామ్రాజ్యంపై పోరాటం చేయ సంకల్పిస్తాడు భగత్‌సింగ్. కాలక్రమంలో **HRA** ను **HSRA** గా 'హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్'గా మారుస్తారు మిత్రులందరు కలిసి.

1925వ సంవత్సరంలో తండ్రి కోరిక మేరకు కాన్పూర్ నుండి లాహోర్‌కు తిరిగి వస్తాడు భగత్‌సింగ్. తర్వాతి సంవత్సరంలోనే భగత్‌సింగ్, అతని కొందరు సహచరులతో కలిసి 'నవజవాన్ భారత్ సభ' అని యువ మిలిటెంట్ సంస్థను స్థాపిస్తాడు. 1926 సంవత్సరంలో 'వర్కర్స్ అండ్ ఏజెంట్స్ పార్టీ'కి సంబంధించిన సోహన్‌సింగ్ జోష్‌తో పరిచయం ఏర్పరచుకుంటాడు. ఆ పార్టీకి **"Kirti"** అనే మాసపత్రిక ఉండేది పంజాబీలో. ఆ పత్రిక ఎడిటోరియల్ బోర్డ్‌లో సభ్యుడిగా కొనసాగుతాడు. ఆ పత్రికలో 'విద్రోహి' అనే కలం పేరుతో ఒక ఆర్టికల్ రాసినందుకు 1927 సంవత్సరంలో తొలిసారిగా భగత్‌సింగ్ అరెస్ట్ చేయబడుతాడు. ఆ సంవత్సరంలోనే లాహోర్ దసరా ఉత్సవం 'బాంబ్ విస్ఫోటనం' కేసులో కూడా నిందితుడుగా భగత్‌సింగ్‌పై నేరం మోపబడుతుంది. తర్వాత 60,000 వేల రూపాయల పూచీకత్తుపై విడుదల చేయబడుతాడు. తగిన ఆధారాలు లేక ఆ కేసు కొట్టి వేయబడుతుంది.

భగత్‌సింగ్ జీవితంను ప్రభావితం చేసిన అంశాలు ముఖ్యంగా రెండు అందులో ఒకటి 'జలియన్‌వాలా బాగ్' ఉదంతం. రెండవది లాహోర్‌లో 'సైమన్ కమీషన్'ను ఎదిరించడం లాలాలజపత్‌రాయ్ నాయకత్వాన.

'జలియన్‌వాలా బాగ్ ఉదంతం' జరిగినప్పుడు భగత్‌సింగ్ వయసు పన్నెండు సంవత్సరాలు. అది 13 ఏప్రిల్ 1919వ సంవత్సరం పంజాబీలకు ఇష్టమైన 'బైసాకీ' హార్వెస్ట్ ఫెస్టివల్ రోజు. ఆ రోజు అమృత్‌సర్‌లో స్వర్ణదేవాలయానికి కూతవేటు దూరంలో, 'జలియన్ వాలాబాగ్'లో క్రూరమైన రౌలట్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలుపడానికి 20,000 మంది ప్రజలు జమ అవుతారు. రౌలట్ చట్టమంటే బ్రిటిష్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Shaheed+Bhagat+Singh+Sabbani+Publications**

* * *